కర్నూలు | నంద్యాల

వార్త

24 జనవరి 2026 శనివారం పేజీలు 4


# వైసీపీ కౌన్సిలర్ల ఆత్మగౌరవం సమస్య.. పరువు తీసిన కమిషనర్..!

**: 52 పోస్టులు ఏప్రిల్ తర్వాతే తీసుకుంటాం కమిషనర్..**

**ఆదోని క్రైమ్ జనవరి 23, ప్రభాతవార్త:** ఆదోని మున్సిపాలిటీలో కౌన్సిల్ రసా బస కౌన్సిల ర్ల 52 ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను గురించి చర్చ లో భాగంగా వైసిపి





కౌన్సిలర్లు సందీప్ రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ వర్కర్స్ అవసరం ఉందని చెప్పి ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న 52 పోస్టులను భర్తీ చేసేందుకు కౌన్సిల్ తీర్మానం చేసిన విషయం విధాతమే అయినప్పటికీ జనరల్ ఫండ్ నుండి తీసుకోవచ్చని సీఎండీ నుంచి అనుమతులు వచ్చినప్పటికీ తీసుకోకుండా బడ్జెట్ లేదని ఏప్రిల్ తర్వాత తీసుకుంటామని కమిషనర్ కృష్ణ స్పష్టం చేశారు. మున్సిపల్ బడ్జెట్ సమావేశం అర్ధాంతరంగా వాయిదా పడటంతో ప్రజలు మా వార్డులో కొన్ని అభివృద్ధి పనులను జరగకుండా వాయిదా పడడం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ఘోర.. రోడ్డు ప్రమాదం..!

: గాల్లో పల్టీలు కొట్టిన కారు నుజ్జునుజ్జు
: ఇద్దరు వ్యక్తులు మృతి..
: మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**పెద్దకడబూరు జనవరి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలో హనుమాపురం బస్టాండ్ దగ్గర నేషనల్ హైవే పై శుక్రవారం ఉదయం 8 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదోని నుండి ఎమ్మిగనూరు వైపు వస్తున్న కారు హనుమాపురం దగ్గర రోడ్డుకు అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించిపోయి పక్కనున్న పొలంలోకి వెళ్లి టేకు చెట్టును ఢీ కొట్టి గాల్లో పటేల్ కొట్టింది దీంతో కారు నుజ్జునుజ్జయింది కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆ ప్రాంతంలో కొంతసేపు భయానక వాతావరణ నెలకొంది తీవ్రంగా గాయపడిన కారులో ఉన్న వ్యక్తులను అతి కష్టం మీద స్థానికులు పోలీసులు బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు కారు అతివేగంతో రావడం వల్ల అదుపుతప్పి పల్టీలు కొట్టిందని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు



# కొలనుభారతి క్షేత్రం.. భక్తజన సంద్రం..!

- వైభవంగా వసంత పంచమి వేడుకలు
- కొలనుభారతికి అక్షరాభ్యాసాల కోసం తరలివచ్చిన భక్తజనం



**కొత్తపల్లె, జనవరి 23, ప్రభాతవార్తః** కొత్తపల్లె మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొలనుభారతిలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్రంలో ఏకైక సరస్వతీ క్షేత్రం శ్రీశైలం కొలనుభారతి క్షేత్రాన్ని దత్తత తీసుకున్న తరువాత తొలి విడత కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన భక్తుల కోలాహల నడుమ అమ్మవారి పుట్టిరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనవాయితీగా తెల్లవారుజామున బ్రహ్మమూర్తంలో శ్రీశైల దేవస్థానం నుండి తెచ్చిన పట్టువస్త్రాలను నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య శ్రీశైల దేవస్థాన ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు, నంద్యాల పార్లమెంటు టీడీపీ బాధ్యులు మాండ్ర శివానందరెడ్డి దంపతుల చేతులమీదుగా



అమ్మవారికి పట్టువస్త్రాలు అందించడంతో సరస్వతీదేవి పుట్టిన రోజు వేడుకలు ప్రారంభమయ్యాయి. అమ్మవారిని సరస్వతీదేవి అలంకరణలో అలంకరించి ఛారుఘోషిని నదిజలాలతో జలాభిషేకం, కుంకుమార్చన పుష్పార్చన, మహామంగళహారతి నిర్వహించాక అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటల నుంచి భక్తుల రద్దీ బాగ పెరిగింది. ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దరి ్శంచుకున్నారు. తమ చిన్నారులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసాలు చేయించుకున్నారు. కొలనుభారతి లోని ఆర్యవైశ్య అన్నదాన సత్రం కొలనుభారతి ఆలయం శివపురం సమీపంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో వుంచుకొని పోలీసులు కొలనుభారతి ఆలయానికి కిలోమీటరు దూరంలో శివపురం గూడెం వద్ద కార్లను నిలిపివేశారు. ఆటోలు, ద్విచక్రవాహనాలకు, బస్సులు మాత్రమే క్షేత్రం వద్దకు అనుమతించారు. ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. అవసరమైన వారికిచికిత్స అందించి మందులు పంపిణి చేశారు. ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు వచ్చిన భక్తులందరికి మజ్జిగ పంపిణి చేశారు. 25 వేల మంది





భక్తులు, 820 అక్షరభ్యాసాలు జరిగినట్లు ఉత్సవ ఏఈవో ఫణింద్రప్రసాద్ తెలిపారు.



## కెసి కెనాల్‌కు అకస్మాత్తుగా నీటిని నిలిపివేశారన్న..

# ఆరోపణలు అవాస్తవం

**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** కెసి కెనాల్‌కు అకస్మాత్తుగా నీటిని నిలిపివేశారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కెసి కెనాల్ ఈఈ ప్రతాపరెడ్డి తెలిపారు. నందికోట్కూరు మండలం మల్యాల పంప్‌హౌస్ వద్ద రైతులు అందోళన చెపట్టినట్లు ప్రచారంలోకి వచ్చిన నేపథ్యంలో గత డిసెంబరు 2న నిర్వహించిన ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు సమావేశంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వివిధ ప్రాజెక్టుల నిర్వహణ పరిస ్థితి మరియు సాగుకు అవసరమైననీటి లభ్యతపై సమగ్రంగా చర్చించి ఈనెల 15వ తరువాతే కేసి కెనాల్‌కు నీరు అందుబాటులో ఉండదని స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈఈ ప్రతాపరెడ్డి శు క్రవారం తెలిపారు. సమావేశంలో కెసి కెనాల్ 0/0 కి మీ. నుండి 150 కి. మీ వరకు రబీ సాగుచేయకూడదని ఈనిర్ణయాలు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. తుంగభద్ర డ్యాంలో గేట్లకు అత్యవసర మరమ్మత్తుల కారణంగా డ్యాం నుండి నీటి విడుదల పరిమితమై అందుబాటులో ఉన ్న నీటి పరిమాణం గణనీయంగా తగ్గిపోయింది. ఈసాంకేతిక పరిస్థితుల నేపథ్యంలో నీటి సరఫరా విషయంలో నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యాత ఇస్తుపనిచేస్తుందని అయితే అందుబాటులో లేని నీటిని సరఫరా చేయడం సాధ్యం కాదన్న వాస్తవాన్ని రైతులు అవగాహన చేసుకోవాలని కోరారు. ఈవిషయంపై సాగునీటి శాఖ లేదా ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి వాస్తవాధారం లేదని స్పష్టం చేశారు.

## నాటకీయ పరిణామాల మధ్య మరోమారు..

# డైరెక్టర్ల ఎన్నికల వాయిదా..!

- శాంతిభద్రతల పరిరక్షణ కోసం అంటున్న పోలీసులు
- ఇక్కడ అశాంతి కనబడలేదే..!?







**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** విజయపాల డేయిరీ డైరెక్టర్ల ఎన్నికల ప్రక్రియ నాటకీయ పరిణామాల మధ్య మరోమారు వాయిదా పడింది. నంద్యాల విజయ డేయిరీలో గత కొన్ని నెలలుగా నోటీసులు, వార్నింగ్‌లు, సవాళ్ళ మధ్య పోలీసుల రంగప్రవేశంలతో టెన్షన్ టెన్షన్‌గా కొనసాగింది. అయితే 10 రోజుల క్రితం ఈనెల 23న డేయిరిలో వున్న మూడు డైరెక్టర్ల పదవులకు నోటీఫికేషన్ జారీచేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం నోటీఫికేషన్ జారీ అయినప్పటి నుండి మొత్తం ఎన్నికల ప్రక్రియ అంతా రిటర్నింగ్ అధికారి, పోలీసుల చేతుల్లోకి వెళ్తుంది. ఎట్టకేలకు 23వ తేది రానే వచ్చింది దీంతో డేయిరీ పధిలో ఉన్న శాంతినగర్, మునగాల, గోరుకల్లు డైరెక్టర్ పదవులకు నామినేషన్ వేయడానికి ఉదయం 9 గంటలకే అభ్యర్థులు డేయిరీలోకి చేరుకున్నారు. అయితే ఆ పాటికే భారీ పోలీసు బలగాలు డేయిరీలో మోహరించి ఉన్నారు. దీంతో ఆ వార్తను కవర్ చేయడానికి ప్రింట్ అండ్ ఎక్ట్రానిక్ మీడియా కూడ అక్కడికి చేరుకుంది. అభ్యర్థులు వచ్చినప్పటి నుండి ఓ పోలీస్ అధికారి ఎన్నికలు వాయిదాపడ్డాయి. నామినేషన్ ప్రక్రియ జరగదంటూ ఇంటికి వెళ్లాలని అభ్యర్థులను ఒత్తిడిచేయడం చోటుచేసుకుంది. అయితే శాంతినగర్ సొసైటికి నామినేషన్ వేయడానికి వచ్చిన ప్రమీళా రాణి ఆ పోలీస్ అధికారితో పలు ప్రశ్నలను సందించింది. అలాగే మునగాల సొసైటికి నామినేషన్ వేయడానికి వచ్చిన నాగేశ్వర్‌రెడ్డి అనే అభ్యర్థి ఇక్కడ పోలీసులే మమ్ములను వెనక్కు పంపుతున్నారన్నారు. అయితే ఎట్టకేకలకు ఎన్నికలు శాంతిభద్రతల దృష్ట్యా వాయిదాపడ్డాయని ఎండి ప్రదీప్ చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల కారణంగా నామినేషన్ ప్రక్రియ నిలిపివేయడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే పోలీసుల సూచన మేరకు ఎన్నికలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఇప్పటికే రెండోసారి ఎన్నికలు వాయిదాపడ్డాయన్నారు. ఇక్కడ ఏమి జరుగుతుందో అందరికి తెలిసిందేనని ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. వచ్చే నెలలో నామినేషన్ ప్రక్రియ ఉండోచ్చని చెప్పారు. న్యాయనిపుణులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. నంద్యాల విజయా డేయిరీ కొనసాగుతుందంటే ఇక్కడ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కృషి శ్రమ వల్లే ఉందని మరోమారు భోవోద్వేగంతో చెప్పారు. ఎన్నికలు వాయిదాపడడంతో అటు రైతులు, ప్రజలు, అభ్యర్థులు ప్రభుత్వంపై నిందారోపణలు చేశారు.

# పరిశ్రమల స్థాపనను.. ప్రోత్సహించండి

: సింగిల్ డెస్క్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలి
: ఫిబ్రవరి మొదటి వారంలో ఎంఓయూ పరిశ్రమల భూమి పూజలు

**కర్నూలు, జనవరి 23, ప్రభాతవార్త :** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పెండింగ్ లేకుండా అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న పరిశ్రమలు ఫిబ్రవరి మొదటి వారంలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌ను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసి గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఇంచార్జి ఎల్డీఎంను ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహకాల్లో భాగంగా 19 క్లెయిమ్‌లకు రూ.1 కోటి 34 లక్షల 72 వేల రూపాయల మేర ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ వెల్లడించారు. పెట్టుబడి రాయితీ కింద ఈ మొత్తం మంజూరు చేయబడిందని తెలిపారు. కేటగిరీల వారీగా ఎస్సీకి చెందిన 18 మందికి, ఎస్టీకి చెందిన ఒకరికి ప్రోత్సా



హకాలు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పరిశ్రమల శాఖ ఇంచార్జి జీఎం జవహర్ బాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, ఎస్సీ-ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రాజామహేంద్రనాథ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా.. నారా లోకేష్ జన్మదిన వేడుకలు

: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తల సందడి

**కర్నూలు హాస్పిటల్ జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య-ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిశ క్రిష్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ వి.కమ్మింగ్, ఆకెపోగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి, ప్రజలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ క్రమశిక్షణ, సేవాభావంతో యువతకు ఆదర్శంగా నిలిచిన నాయకుడని ప్రశంసించారు. కార్యకర్తల సంక్షేమానికి భీమా, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలతో అండగా నిలుస్తున్నారని తెలిపారు. విద్యామంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని



రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. నారా లోకేష్ రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి, రాష్ట్రాభివృద్ధిలో విశిష్ట పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి.. విస్తృత అవకాశాలు



– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** ఆహారశుద్ధిరంగంలో స్వయం ఉపాధికి విస్తృ అవకాశాలున్నాయని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం పిఎంఎఫ్‌ఎంఈ (ప్రధానమంత్రి ఫార్మలైసన్స్ అఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైసెస్) పథకం కింద ఏర్పాటు చేసిన రోటీమేకర్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ పట్టణంలోని బొమ్మలసత్రం ప్రాంతంలో ప్రారంభించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి ఆధ్వర్యంలో అల్ల రామిరెడ్డి ద్వారా ఏర్పాటు చేసిన ఈయూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార శుద్ధి రంగంలో నంద్యాల జిల్లాలో గణనీయమైన ప్రగతిసాధించబడుతుందన్నారు. పీఎంఎఫ్‌ఎంఈ పథకం ప్రధాన లక్ష్యం ఒక్కొ ఇంటి నుండి ఒక్కొ చిన్నవ్యాపారవేత్తను తయారుచేయడం అని



స్పష్టం చేశారు. ఈపథకం ద్వారా లబ్దిదారులకు యూనిట్ వ్యయంపై 35 శాతం సబ్సిడితో పాటు బ్యాంకుల ద్వారా 90 శాతం రుణ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. లబ్దిదారుడు కేవలం 10 శాతం మాత్రమే స్వంత వాటాగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈపథకం ద్వారా రోటీ మేకింగ్ యూనిట్లతో పాటు ఐస్‌క్రీమ్ తయారి పచ్చళ్ళ తయారీ, బేకరీలు, నూడుల్స్ తయారీ, పానీపూరి తయారీ వంటి వివిధ రకాల ఆహారశుద్ధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాలున్నాయన్నారు. కేవలం తయారిదశకే పరిమితం కాకుండా బ్రాండింగ్, మార్కెటింగ్, మౌలిక సదుపాయాల కల్పనకు కూడ ఈపథకం ద్వారా పూర్తిస్థాయి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఆర్థికసంవత ్సరంలో జిల్లాలో 188 యూనిట్లు మంజూరు లభించగా వాటిలో 70 యూనిట్లు ఇప్పటికే గ్రౌండ్ అయ్యాయని అదనంగా మరో 50 మంది లబ్దిదారులను గుర్తించామని తెలిపారు. ఈపథకాన్ని వ్యక్తిగత లబ్దిదారులతో పాటు స్వయం సహాయ సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కూడ వినియోగించుకోవచ్చునా ్నరు. కార్యక్రమంలో ఫుడ్‌ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుండిపెంట ప్రధాన రోడ్ల అభివృద్ధికి.. ముందడుగు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి23, ప్రబాతవార్త :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం, శ్రీశైలం మండలం సుండిపెంట ప్రదాన రోడ్ల అభివృద్ధికి ముందడుగు పడింది. నియేజకవర్గంలో సుండిపెంట గ్రామభివృద్ధికి శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించి అబివృద్ధి ధ్యేయంగా ఎంచుకోని సాగడం కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఇంటింటికి



పైపులైన్ పనులు, ప్రదాన రోడ్లు నిర్మాణం పనులు ఊపందుకున్నాయి. కాలనీ ప్రజల కళను సహకారం అవుతుండడంతో ప్రజలు ఏమ్మెల్యేకు జేజేలు పలుకుతున్నారు. గత ప్రభుత్వ హయంలో అబివృద్ధికి అమడ దూరంలో ఉన్నది అనక తప్పదు. శ్రీశైలం నియేజకవర్గంలో శ్రీశైలం మండలం ఓ రోల్డు మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ఏమ్మెల్యే ఓ ప్రణాళిక ప్రకారం అబివృద్ధికి శ్రీకారం చుట్టడం సంతోషించదగ్గ విషయం అంటున్నారు కాలనీ ప్రజలు. ప్రదాన రోడ్ల విస్తరణ పనులకు స్థానిక ప్రజలు, వ్యాపారస ్థలు కూడా స్వచ్ఛందంగా



ముందుకు వచ్చి పనులకు అటంకం లేకుండా సహకారం అందించడం జరుగుతుంది. సుండిపెంట గ్రామంలో ప్రదాన రోడ్ల పనులు కూడా చేపట్టబోయే గుత్తేదారునితో క్వాలీటి అండ్ క్వాంటిటీతో రాజీ లేకుండా పనులు చెయించాలని కాలనీ ప్రజలు కొరుతున్నారు.

# ఆలూరులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

: ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో లోకేష్ పుట్టినరోజు వేడుకలు.. బైక్ ర్యాలీ.

**ఆలూరు జనవరి 23 ప్రభాతవార్త :** ఆలూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో యువ నాయకుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, వైకుంఠం ప్రసాద్, మండల ప్రదాన కార్యదర్శి కొమ్ము రాజు కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పన, విద్యా రంగ సంస్కరణలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత, రైతులు, మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నారా లోకేష్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిలెకల్ వెంకటేష్, దేగుల పాడు సర్పంచ్ నీలకంఠ, బెల్డోన సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, ఆలూరు మండల కన్వీనర్ శీనప్ప యాదవ్ రామదుర్గం తిమ్మప్ప, ఆస్పరి కృష్ణయ్య, ఎల్లార్తి మల్లికార్జున, మీనాక్షి నాయుడు, భాస్కర్, కిష్టప్ప, గుల్యం ప్రకాష్, శ్రీధర్, దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, దేవరగట్టు చైర్మన్ వీర నాగప్ప, చిప్పగిరి



మండల కన్వీనర్ కొండ పురుషోత్తం, ఆలూరు యువ నాయకులు కిట్టు అంబన్నటిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు పటిష్ట చర్యలు..

**కర్నూలు జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహ , ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. జి ఎం ఎస్ కెలు మరియు ఈగల్ బృందంతో కలిసి కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .మహిళలపై జరిగే అఘాయిత్యాలు మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు. . అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ 1972కి సమాచారమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులు కర్నూల్ 4 పట్టణ సిబ్బంది స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కెసికెనాల్ రైతాంగం పరిస్థితి దయనీయం కపటప్రేమ రైతాంగంపై కూటమిప్రభుత్వం

– వైకాపామండల అధ్యక్షులు నాగిరెడ్డి ధ్వజం



**పగిడ్యాల, జనవరి 23, ప్రభాతవార్త :** కెసి కెనాల్ రైతాంగం పరిస్థితి దయనీయం మారిందనీ, కూటమి ప్రభుత్వం రైతాంగంపై కపటప్రేమ చూపుతుందనీ పగిడ్యాల మాజీ జెడ్పీటిసి వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం రైతాంగంతో కలిసి కెసికెనాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అధికవర్షలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండాలా డిశంబరు వరకు కలకలలాడినటువంటి పరిస్థితి ఉన్నప్పటికీ ఈరోజు కెసికెనాల్‌కు జనవరి రెండవ వారంలో నీటిని నిలుపుదల చేయడం చాలా అన్యాయమనీ కూటమి ప్రభుత్వానికి రైతాంగంపై ఎంతటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చాన్నారు. రాష్ట్రానికి తాగునీరు సాగునీరు సమాజానికి వెలుగు ఇచ్చినటువంటి శ్రీశైలం ప్రాజెక్టు కింద సర్వం కోల్పోయినటువంటి గ్రామాలు ఉన్నటువంటి నందికొట్కూరు నియోజకవర్గంలో దాదాపు 20వేల ఎకరాలు కెసి కెనాల్ ఆయకట్టుకింద రైతులు పంటలు వేస్తున్నారన్నారు. ఖరీఫ్‌సీజన్‌లో అధికవరా ్షలతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయిన జీవనం సాగిస్తున్నప్పుడు ఈ విదంగా రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వం అప్రజాస్వామి కంగా వ్యవహరిస్తుందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక అధిక పెట్టుబడులతో రైతాంగం నష్టపోతున్న నేపథ్యంలో ఆదుకోవడం మరిచి పొట్టగొట్టడం చందంలా కూటమి ప్రభుత్వం తీరువుందన్నారు. అన్నంపట్టే అన్నధాతను హత్యచేయడం లాంటిదేఅనీ, కావున కెసికెనాల్‌కు వెంటనే ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకో వాలన్నారు. లేనిచో రైతాంగాన్ని కూడగట్టుకుని వైకాపా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాష్ట్రయూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నందికొట్కూరు ఇన్‌చార్జ్ డాక్టర్ సుధీర్‌దారా సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతా మన్నారు. కెసి కెనాల్ ఆయకట్టుకు సాగునీరు అందించకుండా పంటలను ఎండగొట్టి మా కళ్లెదుటే కెసికెనాల్ పైనుంచి హంద్రీనీవా నీళ్లతో రాష్ట్రానికి తరలిస్తుంటే నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలు చూస్తూ ఊరుకునే ప్రసక్తేలేదనీ హెచ్చరించారు. సంబంధితాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కెసి కెనాల్ ఆయకట్టుకు సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలనీ మాజీ జెడ్పీటిసి వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు, జనవరి 23, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరులో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాఖలో బాలింతలకు, గర్భిణీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం కరివేన గ్రామంలోని మానవతా వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసిన మంత్రి లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా, పార్టీ నేతగా నారా లోకేష్ గారి చేస్తున్న అభివృద్ధి పనులను, పార్టీ శ్రేణులకు భరోసాగా నిలిచిన రూ. 5 లక్షల భీమా వంటి అంశాలను గుర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు రవీంద్ర బాబు, సొసైటీ ఛైర్మన్ షాబుద్దీన్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలిముల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, నాఘుర్ ఖాన్, కొప్పరపు రవి ప్రసాద్, శంకర్, కమతం సుబ్బయ్య, తీమోతి, నరసింహులు లతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యంకు పాల్పడితే కఠిన చర్యలు

**గోనెగండ్ల, జనవరి 23, ప్రభాతవార్త :**



విద్యుత్ వినియోగం దారులు విద్యుత్ చౌర్యంకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ సీఐ నాగరాజు యాదవ్,డబ్లుఎస్ఐ షేక్ మౌల, అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండల పరిధిలోని బోదేపాడు గ్రామంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు పర్యటించారు.గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు.విద్యుత్ ప్రమాదలు జరగ కుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివరించారు.విద్యుత్ వినియోగం, ప్రమాదాలు, విద్యుత్ చౌర్యం పై అవగాహన కల్పించారు.ప్రజలకు అవగాహన పత్రాలను అందజేశారు. గ్రామ కూడలిలో పోస్టల్స్‌ని అతికించారు. విద్యుత్‌ను ఎలా ఆదాచేయాల్లో వివరించారు. ప్రతి ఇంటి వారు విద్యుత్ మీటర్‌ను ఏర్పాటు చేసుకోవాలని, జంతువుల వేటకు వాడే ఉచ్చుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వారాదన్నారు. రైతులు పొలాలలో ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు లు పోతే రైతులే వేసుకోరాదని విద్యుత్ తీగలపట్ల చిన్న పిల్లలు జాగ్రత్త వహించాలని ఇండ్లలో హీటర్ వాడే సమయంలో స్వీచ్ ఆఫ్ చేయకుండా నీటిని తాకరాదని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది షఫీల్లాఖాన్, చాంద్‌బాషా, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

– వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి బుసినే చంద్రశేఖర్

**హొలహర్వి, జనవరి 23, ప్రభాతవార్త;**



పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటామని వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి బుసినే చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన హొలహర్విలో ఆయన పర్యటించారు. గత వారం రోజుల క్రితం హొలహర్విలో ఇరువర్గాల గొడవల జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘర్షణలో గాయపడిన వైఎస్సార్సీపీ కార్యకర్త గాదిలింగప్పను పరామర్శించారు. గొడవకు గల కారనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ టీడీపీ నాయకులు దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని విమర్శించారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. టీడీపీ నాయకుల దౌర్జన్యాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని వాపోయారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్సీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు భయపడరన్నారు. 2029 ఎన్నికల్లో టీడీపీకి పుట్టగతులు ఉండవని తెలిపారు. వైఎస్సార్సీపీ నాయకులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ నాయకుఉలు బాపురం చెన్నప, సుంకన్న, గోపాల్, బసవరాజు, శివరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## బొడెమ్మ సత్రాన్ని తక్షణమే బ్రహ్మణులకు అప్పజెప్పాలి



**కర్నూలు విద్య, జనవరి 23, ప్రభాతవార్త:** వైజాగ్‌లో గల బొడెమ్మ సత్రాన్ని స్థానిక కార్పొరేటర్ తాళం వేయడాన్ని ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తీవ్రంగా ఖండిస్తుందని ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షుడు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బొడెమ్మ సత్రాన్ని తక్షణమే బ్రహ్మణులకు అప్పజెప్పాలని లేనిచో బ్రహ్మణుల మనోభావాలు దెబ్బతినతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈవిషయంలో జోక్యం చేసుకొని సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈబొడెమ్మ సత్రం విషయంలో వైజాగ్ బ్రహ్మణులకు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య అండగా ఉంటుందని రామరాజు తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల కన్వీనర్ నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ప్రతిపౌరుడి ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**ఆళ్లగడ్డ, జనవరి 23, ప్రభాతవార్త:**



18 సంవత ్సరాలు నిండిన ప్రతిపౌరుడి ఓటరు నమోదు చేయుటకు అలాగే మరణించిన వారి ఓట్లను తొలగించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆళ్లగడ్డ మండల తహాశీల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయంలో రా ష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ల అదేశాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని పోలిటికల్ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 18 సంవత ్సరాలు నిండిన ప్రతిపౌరుడికి ఓటు నమోదు కొరకు, అలాగే మరణించిన ఓట్లను తొలగించడానికి అన్నిరాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.అన్నిరాజకీయ పార్టీల నాయకులు ప్రతిబూత్‌కు ఏజెంట్లను నియమించుకోవాలని ఆమె తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆళ్లగడ్డ నియోజకవర్గ 6 మండలాల తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

## పశువైద్యశిబిరాలతో రైతులకు ప్రయోజనం

**మహానంది, జనవరి 23, ప్రభాతవార్త:**



రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పశువైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్థకశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని గాజులపల్లె గ్రామంలో పశువైద్యకేంద్రం వద్ద డా.శివానంద్ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన, ఉచిత పశువైద్యశిబిరాలను ప్రారంభించారు. పశువైద్యులు డా.శివానంద్ మాటా ్లడుతూ పశువుల ఉత్పాదకతను పెంచే లక్ష్యంగా పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈశిబిరాలను ప్రతిరైతు వినియోగించుకోవాలన్నారు. ఈ పశువైద్యశిబిరంలో పశువులకు నట్టల నివారణ, గొర్రెల వ్యాధి నిరోధక టీకాలను వేసి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం పాడి రైతులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పశుసంవర్థక అధికారులు చంద్రమోహన్, వెంకటసుబ్బారెడ్డి, గోవవరం సొసైటి చైర్మన్ గంగవరపు ఉమా మహేశ్వర్‌రెడ్డి అటవీ శాఖ అధికారులు విజయ్ వర్ధన్, మద్దిలేటిస్వామి, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొనా ్నరు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

– ఈడిగ గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలూరుకు భారీగా తరలివెళ్లిన టీడీపీ నాయకులు

**హొళగుంద, జనవరి 23, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను హొళగుందలోని సిద్ధేశ్వర రైస్ మిల్లులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈడిగ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలూరుకు భారీగా టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు. రాజేంద్రగౌడ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, వంద బైకులతో ఆలూరుకు భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా రాజేంద్రగౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి వైకుంఠం జ్యోతితోనే సాధ్య మన్నారు. నారా లోకేష్ పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో అహర్నిశలు కష్టపడుతున్నా రన్నారు. తండ్రి సీఎం నారా చంద్రబాబునాయుడికి తగ్గ తనయుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాడన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. టీడీపీ నాయకులు మిక్కిలినేని అయ్యప్ప, వెంకట్‌గిరి, దిడ్డి తిక్కకస్వామి, ఈడిగ లక్ష్మినారాయణగౌడ్, మైనార్టీ నాయకుడు ఆదామ్, మొయిన్ బోయ మల్లి, ఆలూరు వలీబాషా, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లి, బుడగ జంగాల రామంజిని, సిద్ధు, శాలి అమాన్, బకాడి వీరేష్, గజ్జహల్లి అలాం, దుర్గ ఎల్లప్ప పాల్గొన్నారు.

## నేతాజీ పాఠశాలలో వైభవంగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమం

**హొళగుంద, జనవరి 23, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన హొళగుందలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం వైభవంగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా పాఠశాల యాజమాన్యం దాదాపు 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు, మంత్రోచ్ఛరణలతో పూజా కార్యక్రమాలు నిర్వహిరచారు. పూజ కార్యక్రమం అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల యాజమాన్యం తరపున అక్షరాభ్యాస కార్యక్రమానికి వచ్చిన చిన్నారులకు ఉచితంగా పలక, బలపం అందించారు. పెద్దలకు వమియాలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు మాట్లాడుతూ వసంత పంచమి విద్యార్థులకు ఎంతో శుభదినం అని చెప్పారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అందించిన సేవలను కొనియాడారు. పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ బి.మల్లికార్జున, హెచ్ఎం గోపీనాథ్, వైస్ ప్రెసిడెంట్ కె.నాగప్ప, సెక్రటరీ వి.కొ ట్రేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నారలోకేశు బర్త్‌డే వేడుకలు

**క్రిష్ణగిరి, జనవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని క్రిష్ణగిరిలో ఐ.టి మానవ వనరుల శాఖ మంత్రి నారలోకేశు 43వ పుట్టిన రోజుల వేడుకలు మండల టి.డి.పి అధ్యక్షుడు దామోదర్‌నాయుడు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆలంకొండ నబిసాహెబ్, రాష్ట్ర సగరసంఘం డైరక్టర్ అడ్వకేట్ ప్రసాదు పాల్గొన్నారు.పార్టి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారలోకేశు అంచెలంచెలుగా ఎదిగి కార్యకర్తల అభిమానంను చూరగొన్నాడన్నారు. యువగళం పాదయాత్ర చేసి యువకులకు ఆదర్శంగా నిలిచి వారి అన్ని రంగాల్లో ఎదగడానికి ఉపాధి,విద్య అవకాశాలు కల్పిస్తూ తండ్రికి మించిన తనయుడుగా గుర్తింపు పొందాడన్నారు. మండల టి.డి.పి నాయకులు క్రిష్ణగిరి సర్పంచు వరలక్ష్మి, ఆలంకొండ సర్పంచు షహనాబీ,ప్రదాన కార్యదర్శి గురుస్వామి, ఆలంకొండ రఫీ,ఎరుకలచెర్వు నరసింహులు, సోత్రం ఎర్రగుడి సజ్జద్,లక్ష్మి నారయణ, ఆలారఘ, వెంకటేశుగౌడు, సురేశుగౌడు, యస్.సి, యస్.టి విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యుడు పడిగె సురేశు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశంనకు డుమ్మా కొట్టిన అధికారులు

**క్రిష్ణగిరి, జనవరి 23, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని క్రిష్ణగిరిలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్యసమావేశంనకు కొంత మంది అధికారులు డుమ్మా కొట్టారు.దీనిపై మండల యం.పి.పి కంగాటి వెంక్రట్రా మిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజప్రతినిధులు సమావేశంనకు హజరైతే అదికారులు గై ర్హజరు కావడం ఏమిటని ప్రశ్మించారు.అనంతరం మండల యం.పి.డి.ఓ మెహన్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది.అధికారులు వారివారి శాఖల పనితీరును సమావేశంలో వివరించారు.మండలంలో ఏమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.గ్రామాల్లో మంచినీటి సరాఫరా, పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గ్రామాల్లో వలసలు నివారించడానికి ఉపాధి పనులు కల్పించాలన్నారు.గ్రామాల్లో సి.సి రోడ్లు కావాలని కొంత మంది సభ్యులు సభ దృష్టికి తీసుకొని వచ్చారు.వీటిని నివేదికలు తయారు చేసి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.విద్యుత్ ఏ.ఇ మద్దిలేటి మాట్లాడుతూ రైతులు మోటార్లు ఎక్కవగా ఉన్నందున విద్యుత్ వాడకం ఎక్కవ ఉందన్నారు.దీనిని అదిగమించడానికి ట్రాన్స్‌ఫారమ్ ఉండాలన్నారు.ఇది ఉంటే బ్రేక్‌డౌన్ లేకుండా విద్యుత్ సరాఫరా ఉంటుందన్నారు.పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నబిసాహెబ్ మాట్లాడుతూ పత్తికొండలో టమెటా జ్యూస్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరగుతున్నాయన్నారు.ఇది త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు పండించిన కందులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈఅవకాశంను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రసగర సంఘం డైరక్టరు అడ్వకేట్ మాదపురం ప్రసాదు,ఇ న్‌ఛార్జ్ తహసీల్దార్ రాజేశు, ప్రజాప్రతినిదులు, వివిధశాఖల అదికారులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

**కర్నూలు మున్సిపల్, జనవరి 23, ప్రభాతవార్త:**



నగర పరిధిలోని శ్మశాన వాటికలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా సంబంధిత పారిశుద్ధ్య తనిఖీదారులు ప్రత్యేక దృష్టిసారించి ఎప్పటి కప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం 6వ వార్డు గడ్డ వీధిలోని అంఖబ్రస్తాన్ బటౌ శ్మశాన వాటికను కమిషనర్ పరిశీలించారు. వచ్చేనెల బడేరాత్ సందర్భంగా శ్మశానంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట్లు విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు నీటి వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.నాగప్రసాద్ బాబు, టీపీఈ స్వాతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మండల ఎంఈవోగా వెంకటస్వామిరెడ్డి



**రుద్రవరం, జనవరి 23, ప్రభాతవార్త:** మండల ఇంచార్జీ ఎంఈవోగా శుక్రవారం వెంకటస్వామిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. గతంలో రుద్రవరం ఎంఈవోగా వీర రాఘవయ్య విధులు నిర్వహించేవారు. ఈయనస్థానంలో సంబంధిత ఉన్నతాధికారులు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా గణిత ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామిరెడ్డిని ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం శాలువలు కప్పి పూలమాలలతో అభినందనలు తెలిపారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**పాములపాడు, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రివర్యులు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాములపాడు మండల కేంద్రంలో తెలుగు యువత నాయకులు మధుకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏపీ సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు హాజరయి టీడీపీ నాయకులతో కలసి కేక్‌ను కట్‌చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటి అభివృద్ధికి లోకేష్ ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తెచ్చారని ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్నిర పెంపొందించారన్నారు. లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పల్లె శివానందరెడ్డి, హనుమంతరెడ్డి, మాణిక్యం రాజు, నాగార్జున్‌రెడ్డి, రామసుబ్బయ్య, రామకృష్ణ, బషీర్, లింగేష్ గౌడ్, శేఖర్, యల్లా గౌడ్, గోపాల్‌రెడ్డి, జంబులయ్య, విజయభాస్కర్, ఖాశిం, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఆలమూరులో ఘనంగా పార్వేట ఉత్సవాలు



**రుద్రవరం, జనవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో పార్వేట ఉత్స వాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్స వాల్లో భాగంగా రెండవ రోజు ఆలమూరులో తెలుపులపై కొలువైన లక్ష్మీనరసింహస్వామికి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంధం వీరరాఘవరెడ్డిలు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వైసీపీ నాయకులు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయరాముడు, దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు శూలం ప్రభాకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 0 నుండి 150 కిలోమీటర్ల వరకు కెసి కెనాల్ రైతులు సాగుపంట వేయరాదు

**పాములపాడు. జనవరి 23, ప్రభాతవార్త:** కెసి కెనాల్ రైతులు 0 నుండి 150 కిలో మీటర్ల వరకు రబీ పంట సాగుచేయరాదని సాగునీరు అందని కెసి కెనాల్ ఏఈ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు గత డిసెంబరు 2న నిర్వహించిన సమావేశంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ప్రాజెక్టుల నిర్వహణ పరిస్థితి, రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతను సమగ్రంగా పరిశీలించి 15-01-2026 నుండి కెసి కెనాల్‌లో నీరు అందుబాటులో ఉండదని స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కాబట్టి 0 నుంచి 150 కి.మీ. వరకు కెసి రైతులు ఎలాంటి రబీ సాగు చేయరాదని తెలిపారు. కార్యక్రమంలో వర్కు ఇన్‌సె ్పక్టర్ నాగేశ్వరుడు పాల్గొన్నారు.

## సిబ్మంది సంక్షేమానికి అదిక ప్రాదాన్యత

**నంద్యాల, జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి :**



పోలఅసు సిబ్బంది సమస్యల పరిస్కారము కొరకు పోలీసు సంక్షేమ దివస్ కరనగేవెన్సుడే నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో యస్‌పి సునీల్ షేరాన్ నిర్వహించారు. ఈసందర్బమగూ జిల్లాలో వివిద పోలీసు స్టేషన్లు మరియు విబాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బమంది హోంగాడ్సు వారి యొక్క సమస్యల గురించి యస్‌పికి తెలియ జేశారు. యస్‌పి వినతులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకుని వాటిపై సత్వరమే తగు పరిస్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా ఇచ్చారు

## అగ్ని బాదితులకు అండగాఉంటాము

**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్తప్రతినిధి :**



నంద్యాల పట్టణంలోని జివి మాల్ పక్కన గల కార్పెంటు షాపులో గత అర్దరాత్రి జరిగిన బారీ అగ్ని ప్రమాదము అత్యంత దురదృష్టకరమని వారికి అన్ని విదాలుగా అండగా ఉంటామని నంద్యాల తెలుగు దేశం పార్టి కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ హామీ ఇచ్చారు. గురువారము అర్ధరాత్రి జివి మాల్ పక్కను ఉన్న కార్పరెట్ షాపులో విద్యుత్ షార్టు సర్కులేట్ కావడముతో బారీ అగ్ని ప్రమాదము జరిగింది. ఇందులో లక్షలాది రూపాయలు ఫర్నిచరు కాలి బూడిద అయింది.అ షాపును శుక్రవారము ఉదయము నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టి కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ పరిశీలించి వారికి అండగా ఉంటాని హామీ ఇవ్వడము జరిగింది.


## విజ్ఞాన పీఠం మరియు మందిరంలో సామూహిక అక్షరాభ్యాసం

**కర్నూలు విద్య, జనవరి 23, ప్రభాతవార్త:**



నగరంలోని బి క్యాంపులోని విజ్ఞాన మందిరం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా సరస్వతీ అవాహన పూజ, హోమంలో సుమారు 50 విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఏవో సరోజ మాట్లాడుతూ 50 సంవత ్సరాలకు పైగా ఈపరిసర ప్రాంతాల్లో విద్యాపరంగా విజ్ఞాన మందిరం సేవా దృక్పదంతో ప్రారంభించి ముందుకు సాగుతున్నామన్నారు. ఏడవ తరగతి వరకు ఏపీ ప్రభుత్వ గుర్తింపుపొంది నడుస్తుందన్నారు. భగవద్గీత ప్రతిరోజు నేర్పిస్తు కంప్యూటర్ అధారిత, శిశుకేంద్రిత విద్య అధారంగా పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని కూడ పెంచుతున్నామని విజ్ఞాన మందిరం కార్యదర్శి సత్యనారాయణశర్మ తెలిపారు. అలాగే విశ్వహిందూ పరిషత్ సేవా ప్రకల్పమై విజ్ఞాన పీఠంలో కూడ వసంత పంచమి సందర్భంగా సరస్వతీ మాత పూజ అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. ఈసందర ్భంగా విశ్వహిందూ పరిషత్ సేవా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ ఏవి ప్రసాద్ మాట్లాడుతూ సేవా ప్రోమో ధర్మం అన్ని నానుడిని పాటిస్తు విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కేంద్రాలను నడుపుతూ ప్రజలకు సేవ చేస్తుందని తెలిపారు. విజ్ఞాన పీఠం కరస్పాండెంట్ మాణిక్యరెడ్డి, కోశాధికారి రంగారెడ్డి, శశిధర్, చంద్రశేఖర్‌రెడ్డి, గోవిందమ్మ, ఉపేంద్ర భాస్కర్ కౌశిక్‌శర్మ, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.





## నిత్యన్నదాన వితరణ పథకంనకు విరాళం


**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి23, ప్రభాతవార్త :**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు తాడిపత్రి వాస్తవ్యులు ఎం.శివనాగిరెడ్డి దంపతులు రూ.1,00,116/-ల విరాళమును అదే విధంగా అనంతపురం వాస్తవ్యులు ఎ.మనోజ్ కుటుంబ సభ్యులు రూ.1,00,016/-ల విరాళంను పర్యవేక్షకులు కె.శివప్రసాద్‌కు అందజేసారు.ఇరువురు దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## శ్రీశైలదేవస్థానంకు బంగారు తాళిబోట్లు సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 23, ప్రభాతవార్త :**



శ్రీశైలదేవస్థానంకు శుక్రవారంనాడు చెన్నుపాటి తిరుపతిరావు, ఉయ్యూరు, కృష్ణ జిల్లా వాస్తవ్యులు 78 గ్రాములతో తయారు చేయించిన బంగారు తాళిబొట్లను దేవస్థానంకు సమర్పించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు ఈ బంగారు తాళిబోట్లను పర్యవేక్షకులు జి.రవికుమార్,సంబందిత సిబ్బందికి అందజేయడం జరిగింది.అనంతరం వారికి వేధాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రలను,ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# కొలనుభారతి క్షేత్రాన్ని దత్తత ఇవ్వడం రాజకీయ కుట్ర

– మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి






**కొత్తపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:** రాజకీయ కుట్రలో భాగమే కొలనుభారతి దేవి ఆలయాన్ని శ్రీశైలం దేవస్థానం వారికి దత్తత ఇవ్వడమని నందికొట్కూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. ఆయన శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకొని కొలనుభారతి అమ్మవారిని దరి ్శంచుకున్నారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వసంత పంచమికి శ్రీశైలం దేవస్థానం వారు అన్ని ఏర్పాట్లు బాగానే చేశారన్నారు. కాకపోతే ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం అమ్మవారి ఆలయాన్ని శ్రీశైలం దేవస్థానానికి దత్తత ఇచ్చారన్నారు. అమ్మవారిని స్థానికంగా ఉండేవారు కుల మతాలకు తావులేకుండా వందల సంవత్సరాల నుండి కాపాడుతూ వచ్చారన్నారు. ఆదేవిధంగా వంశపార్య పరంగా ఉన్న బ్రాహ్మణుల జీవనోపాధిని, అర్చకత్వాన్ని ఈ దత్తత ద్వారా కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దత్తత ఇవ్వడం అంటే మన అభివృద్ధి చేసుకోవడం చేతకాక వేరేవారి చేతులో పెట్టడమే అన్నారు. అమ్మవారితో రాజకీయాలు చేయడం మంచిదికాదన్నారు. ఈ ఆలయాన్ని దత్తత ఇచ్చి ఇక్కడి స్థానికులను దెబ్బతీశారన్నారు. ఈదత్తత తొలగించి అమ్మవారి స్వయం ప్రతిపత్తిని కాపాడాలని లేకపోతే అమ్మవారి విశిష్టత కోసం తన పోరాటం సాగిస్తున్నాన్నారు.

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన నాయకుడు నారాలోకేష్

**వెల్దుర్తి, జనవరి 23, ప్రభాతవార్త :** విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన విజన్ ఉన్న నాయకుడు విద్యా,ఐటి శాఖ మంత్రి నారాలోకేష్ అని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, అన్నారు.స్థానిక బొమ్మన శివశంకర్‌రెడ్డి స్వగృహం(తెదేపా కార్యాలయం)లో శుక్రవారం మండల తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏపీ మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలను వారు కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకు రావడానికి మంత్రి నారాలోకేష్ ఎంతో కృషి చేశా రన్నారు. తెదేపా నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, పుల్లగుమ్మి మురసాని వెంకటేశ్వరరెడ్డి, రామళ్లకోట రామక్రిష్ణ ఆచారి, రామస్వామి, ముల్లబషీర్, బాబురావు, సూరి, రాఘవేంద్రగౌడ్, రాంబాబు, పాల్గొన్నారు.

**– మాజీ ఎంపిపి స్వగృహంలో ఏపి మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు..**

మండల తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్,మాజీ జడ్పీటీసి పుష్పావతి స్వగృహంలో ఏపి మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు నాయకులు,కార్యకర్తల నడుమ నిర్వహించారు.ఈ సందర్బంగా కేక్ కట్‌చేసి పంచిపెట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను మంత్రి నారాలోకేష్ నెరవేరుస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సిద్దనగట్టు వెంకటేశ్వర్లు, ఆనందయాదవ్, బోయపాటిశీను, నాయకంటిగిడ్డయ్య, సూరి, యల్లరాజు పాల్గొన్నారు.

**– విద్యారంగానికి ఎనలేని సేవ అందించిన నేత మంత్రి నారాలోకేష్...**

రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చిన విజన్ ఉన్న నేత ఏపి విదా ్య, ఐటి శాఖ మంత్రి నారాలోకేష్ అని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్బంగా నారాలోకేష్‌కు ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సుబ ్బరాయుడు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు, తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు, పారిశ్రామిక వేత్తలకు, విద్యారంగానికి ఎనలేని సేవలు అందిస్తునా ్నడన్నారు.

## సేవా భావంతోనే నిజమైన జన్మదినం

: షేక్ వహీద్ హుస్సేన్

**కర్నూలు హాస్పిటల్, జనవరి 23, ప్రభాతవార్త :** మన రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వహిద్ హుస్సేన్ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం పుల్లారెడ్డి విద్యాసంస్థల సమీపంలోని విద్యాపీఠం స్కూల్‌లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పరీక్షా ప్యాడ్లు, పలకలు, పెన్సి ళ్లు వంటి విద్యా సామగ్రిని వహిద్ హుస్సేన్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, నారా లోకేష్ విద్య మరియు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు అని ప్రశంసించారు. తన పుట్టినరోజున కూడా వ్యక్తిగత వేడుకలకు ప్రాధాన్యం ఇవ్వకుండా దావోస్‌లో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి శ్రమిస్తున్న దూరదృష్టి గల నేత అని తెలిపారు.

## కంది రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



**ఆదోని విద్యా, జనవరి 23, ప్రభాతవార్త :** ఆదోని మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు కే లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం ప్రతినిధులు పరిశీలించారు ఎన్నో వ్యయ ప్రయశాల ఎదుర్కొని కందిపండించిన రైతు ఆదోని నుండి సుదూర ప్రాంతాలకు కంది పంటను అమ్ముకోవడానికి వెళ్లి అనేక ఇబ్బందులకు గురయ్యేవారని గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనేక రూపాలలో పోరాటాలు చేసి ఇక్కడే కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు అయ్యేటట్లు చేసిందని రైతులు మార్కెట్ యార్డ్ కు తెచ్చిన సరుకులకు సరైన మద్దతు ధరను ఇవ్వాలని అలాగే కందుల నాణ్యత పేరుతో మద్దతు ధర కన్నా తక్కువ ధరకు కొనుగోలు చేస్తే అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుదర్శన్ మండల కార్యదర్శి రాజు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే డీలర్లను తొలగిస్తాం..

– తహసీల్దార్ లక్ష్మీనారాయణ



**హోలహర్వి, జనవరి 23, ప్రభాతవార్త;** చౌక దుకాణాల డీలర్లు రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే డీలర్ షిప్ రద్దు చేస్తామని తహసీల్దార్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 46 చౌక దుకాణాలు ఉన్నాయని తెలిపారు. చౌక దుకాణంలో నిత్యావసర సరుకులను ప్రతి కార్డుదారునికి పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్లు ప్రతి నెలా 1వ తేదీ నుంచి చివరి వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీ కొంతమంది డీలర్లు సక్రమంగా పంపిణీ చేయడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన డీలర్లను హెచ్చరించారు. రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ కాటా ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ రాజశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు



**కోడుమూరు, జనవరి 23, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి తిరుణాల సందర్భంగా మనవూరు మనజాతర ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో సాగుతున్న క్రీడా కార్యక్రమాలు శుక్రవారం ముందుగా ప్రారంభించిన క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. ఈ పోటీలకు కోడుమూరు మేజర్ గ్రామ సర్పంచ్ భాగ్యరత్న,స్థానిక ఎస్.ఐ డి.వై.స్వామిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వక్తలు ప్రసంగించారు. మారుతున్న కాలానుగుణంగా గ్రామీణ క్రీడలకు ఆదరణ కొరవడుతోందన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు భవిష్యత్ కాలానికి ఎంతో ఉపయోపగపడనున్నాయన్నారు. అయితే ప్రస్తుత రోజుల్లో యువత అంతా క్రీడా కార్యక్రమాలను వదిలేసి ఆన్‌లైన్ గేమ్స్ కు బానిసలుగా మారి, క్రీడలకు దూరం అవుతున్నారన్నారు. వాటి వల్ల యువతకు ఎలాంటి ఉపయోగాలు లేవన్నారు. అందుకే గ్రామీణ క్రీడలకు అందరి ప్రోత్సాహం చూపి యువతను క్రీడలల్లో రాణించాలని ఆశాబావం వ్యక్తం చేశారు. పట్టణంలో జాతర సందర్భంగా మనవూరు మనజాతర ద్వారా క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలల్లో విజేతలైన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు, రెండవ బహుమతిగా 25వేల రూపాయలను అందించనున్నారు. జాతర కమిటి సభ్యులు నర్రానాగేశ్వరరావు, లాయర్ ప్రభాకర్, డాక్టర్ షాకీర్, డాక్టర్ రఘురామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దయాకర్, బాలక్రిష్ణయ్య, బిజెపి సురేంద్ర, ఏకాంబరం, కందనోలు క్రిష్ణయ్య, జయ్యన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**పత్తికొండ,జనవరి 23,ప్రభాతవార్త:** స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద 16వవ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ర్యాలీ అనంతరం తహసిల్దార్ హుస్సేన్ భాష మాట్లాడుతు మన ఓటర్లను బాగస్వాములు చేయడం చేరిక మార్పులు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓట్లపై అవగాహన కల్పించారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రగతి యువతలో చైతన్యం తీసుకొచ్చే తమ ఓటును ఆయుధంగా వజ్రం లాంటిదని వివరించారు. అనంతరం యువతి యువకులచే ప్రతిజ్ఞ చేయించారు. ఎన్నికల డిటి లక్ష్మి, వీరేష్, విఆర్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస మహోత్సవం



**మద్దికెర, జనవరి 23, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మద్దికెరలోని శ్రీ విద్యాసాయి ప్రైమరీ స్కూల్, అగ్రహారం గ్రామంలో వసంత పంచమి అక్షరాభ్యాస మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థ అధినేతలు కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్, ప్రిన్సిపాల్ సునీత ముందుగా గణపతి పూజ, శారదాదేవి పూజతో వైభవంగా చిన్నారులచే సరస్వతీదేవి కటాక్షం కొరకు అర్చకులచే మంత్రోచ్ఛారణల మధ్య పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## టార్గెట్ మేరకు రుణాలు అందించాలి

- డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ షేక్అబ్దుల్ రెహమాన్



**మంత్రాలయం, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని పొదుపు మహిళలకు ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ మేరకు రుణాలు అందించాలని ఐకెపి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ షేక్అబ్దుల్ రెహమాన్ అన్నారు. శుక్రవారం మంత్రాలయంలోని పొదుపు కార్యాలయంలో సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పొదుపు మహిళలకు శ్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ తదితర రుణాలు అందించాలని కోరారు. శ్రీనిధిలో భాగంగా రూ.8.77 కోట్లు రుణాలు అందించాల్సి ఉండగా, రూ.4 కోట్లు అందించినట్లు తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా 1374 గ్రూపులకుగానూ రూ.33 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రుణాల మంజూరులో సీసీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రుణాల టార్గెట్‌లో నిర్లక్ష్యం వహిస్తున్న సీసీ బసవరాజును నిలదీశారు. ప్రభుత్వం టార్గెట్ మేరకు రుణాలు మంజూరు చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఏజీఎం తేజేశ్వర్‌రావు, సీసీలు రామాంజినేయులు, ఖాజా, రామలింగ, చాముండేశ్వరి పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కోడుమూరు,జనవరి 23, ప్రభాతవార్త ః** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం కోడుమూరు పట్టణంలో జరిగాయి. స్థానిక ఇరిగేషన్ క్యాంపు కార్యాలయ ఆవరణంలో జరిగిన ఈ వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి టీడీపీ అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ అనుగొండ రామక్రిష్ణారెడ్డి టీడీపీ శ్రేణుల సమక్షంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం టీడీపీ శ్రేణులు నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి, జై చంద్రన్న, జై.. జై బాబు, జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆ తరువాత రామక్రిష్ణారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో నారా లోకేష్ నాయకత్వాన అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అనంతరం మంత్రి నారా లోకేష్ జన్మదినంను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో టీడీపీ శ్రేణులు రోగులకు బెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ శ్రేణులు గోపాల్ నాయుడు, శంకర్‌రెడ్డి, శీలంక్రిష్ణ, వెంకటేశ్వర్లు, మల్లేష్, నారాయణ, వర్కూర అయ్యప్ప, విజయయాదవ్, రంగన్న, రాఘవేంద్ర, నాగమద్దయ్య, హనుమంత, రామిరెడ్డి, గిడ్డయ్య, రామగిడ్డయ్య, మధుసూదన్‌రెడ్డి, డీలర్ క్రిష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేపట్టే బంద్‌కు సహకరించాలి



**కౌతాళం, జనవరి 23, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా సాధన కోసం శనివారం జరుగుతున్న బంద్‌కు అందరూ సహకరించాలని ఆదోని జిల్లాతోనే అభివృద్ధి సాధ్యమని కౌతాళం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు.శుక్రవారం వారు కౌతాళం పోలీసు లకు శనివారం చేపట్టే బంద్ గురించి తెలియజేశారు. కౌతాళం జేఏసీ సభ్యులు శేషారెడ్డి, దేశాయ్ ప్రహ్లాద ఆచారి, లింగారెడ్డి, సూరి, పాల్ దినకర్, నర్సా రెడ్డి, అబ్దుల్‌సమద్‌లు మాట్లాడుతూ ఆదోని జిల్లా అయితేనే ఐదు నియోజకవర్గాలైన మంత్రాలయం,ఆలూరు,ఆదోని,పత్తికొండ, ఎమ్మిగనూరు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతిఒక్కరూ బంద్‌లో పాల్గొనాలని వారు కోరారు.

## ఘనంగా నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి



**దేవనకొండ, జనవరి 23, ప్రభాతవార్త;** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి పరాక్రమ దివాస్ వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన దేవన కొండలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వక్తలు ఎ.ఉచ్చీరప్ప రిటైర్డ్ హెచ్ఎం, పి.రఘునాథ్, ఎఫ్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ బి.రామాంజనేయులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897లో జానకీ నాథ్ బోస్, ప్రభావతి బోస్‌లకు కటక్‌లో జన్మించారన్నారు. అత్యంత ధైర్య సాహసాలు, జాతీయ అభిమానం, పోరాటంతోనే స్వాతంత్ర్యం లభిస్తుందనే ఆశయాలను ఆయన భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో కీర్తివంతునిగా నిలిపాయన్నారు. గ్రామస్తులు భీమేష్, మల్లికార్జున, రవీంద్రారెడ్డి, నాగరాజు, ఆర్ట్స్ రాజు, ఇబ్రహీం, బొబ్బే మల్లికార్జున, ఏఈఓ హనుమన్న, హరి, ఇనూస్, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవా

– సీఐ వేణుగోపాల్




**దేవనకొండ, జనవరి 23, ప్రభాతవార్త;** మహిళలు హక్కుల గురించి, చట్టాల గురించి తెలుసుకోవాలని సీఐ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని వెలమకూరు గ్రామంలో శుక్రవారం మహిళల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ మహిళల భద్రత పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. సమస్యలు ఎదురైతే భయపడకుండా 112కు డయల్ చేయాలని సూచించారు. మహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలని సూచించారు. గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్కాలర్స్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**నందికొట్కూరు, జనవరి 23, ప్రభాతవార్త :** పట్టణంలోని స్కాలర్స్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతిదేవి ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మి విద్యా సంస్కృతి యొక్క ప్రాధాన్యత వివరిస్తూ అత్యంత భక్తి భావంతో వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు




**ఆదోనిలీగల్, జనవరి 23, ప్రభాతవార్త;** బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజులు పని విధానాన్ని అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగులు ఈనెల 27న చేపడుతున్న సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందని సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న, నాయకులు లక్ష్మన్న తెలిపారు. శుక్రవారం వారు బ్యాంకు ఉద్యోగుల సమ్మె నోటీసుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారానికి బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని విధానం అమలు చేస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షనమే అమలు చేయాలన్నారు. రిజర్వ్ బ్యాంకు ఎల్ఐసీ, జీఐసీ ఇతర ఫైనాన్స్ సంస్థలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా వారానికి ఐదు రోజుల పని ఎప్పటి నుండో ఉన్నటికీ బ్యాంకు ఉద్యోగులకు ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశరు.బ్యాంకు ఉద్యోగులకు పనిభారం పెరుగుతుందని, సిబ్బంది తగ్గిపోతున్నా ఖాళీ భర్తీకి నోటిఫికేషన్ ద్వారా తీసుకోవడం లేదని, దీంతో ఉన్న ఉద్యోగులపై పని భారం పెరుగుతోందన్నారు. ఉద్యోగులకు కార్మికులకు ఉన్న చట్టపరమైన హక్కుల్లో కార్మిక వ్యతిరేక మార్పులు చేస్తున్న కేంద్రప్రపభుత్వ విధానం మార్చుకోవాలన్నారు.

## కె.సి.కెనాల్ కు నీరు వదలాలని రైతులు ధర్నా

**నందికొట్కూరు, జనవరి 23, (ప్రభాతవార్త):** కె.సి.కెనాల్ కు నీరు వదలాలని వివిధ గ్రామాలకు చెందిన రైతులు కోరారు. శుక్రవారం శాతనకోట, మల్యాల, అల్లూరు, గ్రామాల రైతులు మల్యాల హంద్రీనీవా పంప్ హౌస్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ హంద్రీనీవా నీటిని బంద్ చేసి కెసి కెనాల్ కింది రైతాంగానికి నీటిని వదలాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది మార్చి చివరి వరకు నీరు అందించేవారని ఈ ఏడది జనవరి లోనే నీటిని బంద్ చేయడంతో కె.సి.కింద వేసిన కంది, మినుము, వరి, మొక్కజొన్న వేలాది ఎకరాలలో వేసిన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతూ అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని కావున నియోజకవర్గం ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకొని నీటి విడుదలకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## రైల్వే ట్రాక్‌పై యువకుడు మృతి



**నంద్యాల, జనవరి 23, (ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న రైల్వే ట్రాక్‌పై సురేంద్రరెడ్డి(23) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు నంద్యాల మండలంలోని ఉడుములూర్పు గ్రామానికి చెందిన వ్యక్తిఅని పోలీసులు చెప్పారు. సురేంద్రరెడ్డి మేన మామ గత నెల క్రితము టిబి వ్యాదితో మృతి చెందాడు. అయితే అయన నేటి మృతుడు సురేంద్రరెడ్డి పూర్తిగా క్లోజ్‌గా ఉండేవాడని తల్లిదండ్రులు చెబుతున్నారు. మేనమామ మృతి చెందినప్పటి నుండి సురేంద్రరెడ్డి(23) మానసిక వత్తిడికి గురి అవుతున్నాడని అ బాను తట్టుకోలేక శుక్రవారము ఉదయము నంద్యాలకు వచ్చి రైలు కింద పడి అత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు చెప్పినట్లు రైల్వే పోలీసులు చెప్పారు.

## రథసప్తమి వేడుకలకు సర్వం సిద్ధం

**నందికొట్కూరు, జనవరి 23,ప్రభాతవార్త:** శ్రీ ఛాయా ఉషా సమేత శ్రీ సూర్యనారాయణస్వామి దేవస్థానం నందు ఈ నెల 25న జరిగే రథసప్తమి వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. నందికొట్కూరు పట్టణంలో కోటవీధిలో వెలసిన శ్రీసూర్యనారాయణస్వామి ఆలయం రాష్ట్రంలో రెండవ క్షేత్రంగా పేరుగాంచింధి. శ్రీవిశ్వావసునామ సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి 25న ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ ఛాయా ఉషా సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవములు నిర్వహించబడుతుందని ఆలయ ప్రధాన అర్చకులు చిత్తూరు సురేష్‌కుమార్ తెలిపారు. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, 8గంటలకు రథసప్తమి, కుంకుమార్చన, 10 గంటలకు కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం స్వామివారి అన్న ప్రసాదం, మూడు గంటలకు పురవీధుల గుండా రథోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**నందికొట్కూరు, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో కోటవీధిలోని మండల ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు,నోట్ బుక్స్ పంపిణి చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం అలాగే స్తానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంధ్ర నాథ్‌రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఎస్.ముర్తుజావలి, కౌన్సిలర్లు జి.బాస్కర్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్, టిడిపి నాయకులు జమీల్, రజనికుమార్‌రెడ్డి, షకీల్ అహ్మద్, శ్రీనివాసరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ నగర్‌లో దోమలు బాబోయ్ దోమలు

**నంద్యాల హాస్పటల్, జనవరి 23, ప్రభాతవార్త :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ నగర్‌లో ప్రజలు దోమలు బాబోయ్ అంటూ గగ్గోలు పెడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. కాలనీలో ముళ్ళకంపల చెట్లు, డ్రైనేజీలు నిండి ధుర్గంధం వెధజల్లడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలపై దాడి చేస్తున్నాయని దీంతో రోగాల భారిన పడుతున్నామని, చీకటి అయిందంటే బయటికి రాలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ సమీపంలోనే నేతాజి సుభాష్ చంద్రబోస్ హాస్టల్ ఉందని అందులో వందకు పైగా చిన్నారులు ఉన్నారని, దోమల దెబ్బకు అల్లాడి పోతున్నారని కావున ఇప్పటికైన మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది తగు చర్యలు తీసుకొని దోమలను నివారించాలని స్తానికులు కోరారు.

## రజక రాముపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**మిడుతూరు, జనవరి 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పలదడియా గ్రామానికి చెందిన దళిత దేవ సురేష్ మధు అనే వ్యక్తులపై దాడి చేసి దూషించిన కేసులో రజక రాముపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని జై భీమ్ ఆర్మీ సభ్యులు విజయబాస్కర్, పోతురాజు రామ్‌నాథ్, ధనం రాజు, మూల హారిబాబు,ప్రసాద్ డిమాండ్ చేశారు.. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు దీనిపై మూడు రోజులుగా మిడుతూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు తెలిపారు

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఆళ్లగడ్డ, జనవరి 23, ప్రభాతవార్తః** శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామంలోని రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువతకు ఆదర్శ వంతమైన నాయకుడన్నారు. ఆయన రాష్ట్ర అభివృద్ధికి అధునిక సాంకేతికతకు విద్యారంగ ప్రగతి కోసం నిరంతరం కృషిచేస్తున్న దూరదృష్టి గల నాయకుడన్నారు. ముఖ్యంగా ఐటి రంగ అభివృద్ధి యువతకు ఉపాధిరంగ అవకాశాలకు, విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. టీడీపీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**మహానంది, జనవరి 23, ప్రభాతవార్తః** విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో మండల ఇంచార్జీ కంచర్ల శివశంకర్‌చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగపుల్లయ్య, కాకర్ల పుల్లయ్య, ఉప సర్పంచ్ వుశేని, కేశాలు, జయరామ్, సాయిబాబా, నాగేంద్ర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్యేదూడపెంపకం పట్ల రైతులు ఆసక్తి చూపాలి




**పాములపాడు, జనవరి 23, ప్రభాతవార్త ః** ప్యేదూడల పెంపకం పట్ల రైతులు ఆసక్తి చూపాలని అసిస్టెంట్ డైరెక్టర్ డా.మల్లన్న తెలిపారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా జూటూరు గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం మండల పశువైదా ్యధికారి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ నాయకులు మద్దిలేటి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. రైతులకు ఏడీ మల్లన్న సూచనలు చేశారు. ప్రభుత్వం, పశుసంవర ్ధక శాఖ నుండి వచ్చే పథకాలను రైతులు వినియోగించుకొని లబ్దిపొందాలని తెలిపారు. 57 మంది రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి నట్టల నివారణ మందులు అందజేశారు. పశు వైద్యులు ఆశోక్, సాయి లీలా, టీడీపీ నాయకులు, మద్ ్దలేటి అర్జున్ గౌడ్, పురుశోత్తమ్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది కరిముల్లా, తిరుమలేష్, స్వాతి, చాందినిబాయి, పూజిత, స్వేత, రైతులు పాల్గొన్నారు.

## బీఎల్‌ఓలకు మెటీరియల్ పంపిణీ

**మంత్రాలయం, జనవరి 23, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన మెటీరియల్‌ను ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గురురాజారావు శుక్రవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు బీఎల్‌వోలకు టీ షర్టులు, క్యాప్‌లు, పెన్నులు తదితర మెటీరియల్‌ను అందజేశారు. మంత్రాలయంతోపాటు కౌతాళళ, కోసిగి, పెద్దకడబూరు తదితర నాలుగు మండలాల్లో ఉన్న సుమారు 237 పోలింగ్ కేంద్రాలకు 300 టీ షర్టులు పంపిణీ చేశామన్నారు. రేపు జాతీయ ఓటర్‌ల దినోత్సవం సందర్భంగా ఈ మెటీరియల్‌ను పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గంలో జాతీయ ఓటర్‌ల దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



# రంగులు మారుతున్న.. ఈఓ పరిపాలన భవనం..!

**గుత్తేదారులుకు కాసుల పంట..?**

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి23,ప్రభాతవార్త :** మల్లన్న నీ చెంత కొందరు రోజుకో రంగు మారుతూ.మార్చుతూ గుత్తేదారులకు కాసలుపంట కురిపిస్తూ ఉన్నారు స్వామి.నెలల గడువు కాకామునుపే క్షేత్రపరిపాలనాధికారి పరిపాలన భవనం రంగులు మార్పులు జరుగుతున్నాయంటే మల్లన్న సోమ్ముకు ఎంత భద్రత,భాధ్యత ఉందో ఇట్టే తెలుస్తుంది.ఈ మార్పులు చేర్పులు ఏ ఇంజనీరు ఉపాయమో కాని అధ్భుతంగా ఉన్నట్లు క్షేత్రంలో చర్చనీయాంశంగా మారింది.పండుగల పేరుతో గుత్తేదారుల అరకొర పనులతో స్వామి కార్యం, స్వకార్యం అన్నంతగా ఇంజనీర్లు సాగిస్తున్నరన్న ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి.కొందరు శ్రీశైలం ఇంజనీర్లు లోగుట్టుగా బినామీల పర్వంతో గుట్టుచప్పుడు కాకుండా స్వాహా చేస్తున్నారన్న



విమర్శలు కూడా లేకపోలేదు.పరిపాలన భవనంకు ముందు వేసిన రంగులు ఆరక మునుపే మరో మారు రంగులు మారుస్తున్నరంటే అంతర్యం ఏమిటి...?ఈ మార్పులో లోగుట్ట ఏమై ఉంటుంది...?అన్న ప్రశ్నలకు సమాదానం తెలియరావాల్సి ఉంది.స్వామి ఇదేమి చోద్యం అనలా...?దందా అనలా...?దోపిడి అనలా...?ఏ పథం సూటైతుందో సరిచేయి స్వామి.ఈ పదాలన్ని వద్దులే స్వామి ఈ రంగులకు ఇప్పుడేమైంది స్వామి...?అన్న విషయమన్న చెప్పు స్వామి.

# పీఎం సూర్య ఘర్ పనులు పూర్తి చేయాలి

**: పెండింగ్ పనులు ఫిబ్రవరి మొదటి వారం నాటికి ప్రారంభం**

**: ఏప్రిల్ నాటికి ఎస్సీ/ఎస్టీ వర్గాలకు 23,000 సోలార్ ఇన్‌స్టాలేషన్లు**

**కర్నూలు, జనవరి 23, ప్రభాతవార్త :** పీఎం కుసుమ్, పీఎం సూర్య ఘర్ పథకాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఈ పథకాల అమలుపై విద్యుత్ శాఖాధికారులు, కాంట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న పీఎం కుసుమ్ పనులను ఫిబ్రవరి మొదటి వారం నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద



ఎస్సీ/ఎస్టీ వర్గాల కోసం ఏప్రిల్ నాటికి 23,000 సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. సింగిల్ ఫేజ్ కనెక్షన్లు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఇన్‌స్టాలేషన్ సమయంలో మీటర్లు, ఇన్వర్టర్లు, ఎర్త్ వైరింగ్‌లో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని వెండర్లను హెచ్చరించారు. మెటీరియల్ నాణ్యత, పైప్ సీలింగ్, ఎర్తింగ్ అంశాలపై కచ్చితమైన పర్యవేక్షణ ఉంటుందని, థర్డ్ పార్టీ క్వాలిటీ చెక్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంస్థ రోజుకు ఒక్కో టీం ద్వారా 30 ఇళ్ల చొప్పున, మూడు టీములు కలిసి రోజుకు 90 ఇళ్లలో ఇన్‌స్టాలేషన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. దీనివల్ల వారానికి సుమారు 720 ఇళ్లలో ఇన్‌స్టాలేషన్ పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ నాటికి మొత్తం 23,000 ఇళ్లలో సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, విద్యుత్ శాఖ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ



**కర్నూలు హాస్పిటల్ జనవరి 23 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ధన్వంతరి సమావేశ మందిరంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రి అదనపు వైద్య విద్యాధికారి మరియు సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో బాధ్యతాయుతంగా ఓటు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారులు పాల్గొన్నారు. వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడతామని ప్రకటించారు. స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## వసంత పంచమి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**కర్నూలు సీటీ జనవరి 23 ప్రభాతవార్త:** చేతి రాత దినోత్సవం లిఖితోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లూరు లో ఘనంగా నిర్వహించడం జరిగింది. వసంత పంచమి విశిష్టతను తెలుపుతూ ముఖ్య అతిథి మాండ్ర శివానంద రెడ్డి ఈ రోజే మన విద్యాశాఖామంత్రి నారా లోకేష్ గారి జన్మదినం అని తెలుపుతూ విద్యార్థులకు సూచనలు ఇచ్చి చక్కగా చదవాలని కోరారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనాథరెడ్డి, సర్పంచ్ నాగ లక్ష్మయ్య మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాదరెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు..విద్యార్థులు ఉపాధ్యాయులు శివానంద రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు. నేతాజీ చంద్రబోస్ ఘనతను, చేతిరాత యొక్క , ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు పెర్సీ ఇమ్మాన్యుయేల్ ,ప్రసాద్ సార్ ఉపాధ్యాయిని డి.హసీనా బి వివరించడం జరిగింది. క్రమశిక్షణతో ఉంటూ చక్కగా చదవాలని ఉపాధ్యాయ బృందం వివరించడం జరిగింది.

## ఆళ్లగడ్డ అభివృద్ధికి మరెన్నో పరిశ్రమలు

**- జాబ్ మేళాలలో 250 మందికి ఉద్యోగాలు**

**- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, జనవరి 23, ప్రభాతవార్త:** మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆళ్లగడ్డ అభివృద్ధికి మరెన్నో పరిశ్రమలు తీసుకువస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరాం ఫంక్షన్ హాల్‌లో యువతుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించారు. టాటా ఎలక్ట్రానిక్స్, స్కేలింగ్ వర్క్స్ భాగస్వామ్యంతో 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా అందులో 250 మంది నిరుద్యోగ యువతులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టాటా కంపెనీలో ఉద్యోగం ఒక మంచి అవకాశమని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డలోని యువతీ యువకులకు అందరికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్నారు. నారా లోకేష్‌కు ఆళ్లగడ్డ ప్రజల తరుపున హృదపూర్వక జన్మదిన శుభకాంక్షలు ఆమె తెలిపారు.

## ప్రతిఓటు విలువైనదే..

**- కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు మున్సిపల్, జనవరి 23, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ప్రతిఓటు ఎంతోవిలువైనదని ఒక్క ఓటుతోనే ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపొందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని కర్నూలు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ పి విశ్వనాథ్‌పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ప్రతిఓటరు బాధ్యతగా తన ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. శుక్రవారం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులచే కమిషనర్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, డిప్యూటి తహాశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజుర్ బాష, నాగరాజు, సిబ్బంది షబాన బేగం పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ బలోపేతం కోసం.. పనిచేయండి



**: కూటమి ప్రభుత్వము పై వారి మద్దతుదారులలో తీవ్ర అసహనం.. : మాజీ ఎమ్మెల్యే కాటసాని**

**బనగానపల్లె జనవరి 24 ప్రభాతవార్త :** వైయస్సార్ పార్టీ గ్రామస్తాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం కోసం గ్రామస్థాయి లో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకులు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పనిచేయాలని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణం దిలీళి ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం ను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ పరిశీలకురాలు కల్పనలతా రెడ్డి , వైఎస్సార్సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ జి వెంకటరమణ ,నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి , వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి , అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి హాజరయ్యారు.కార్యక్రమం లో గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, అత్తర్ జాహీద్ హుస్సేన్, అబ్దుల్ ఖైర్,అంబటి రవికుమార్ రెడ్డి,అనిల్,కునుకుంట్ల రామన్న, సన్నల జనార్దన్ రెడ్డి, అబ్దుల్ ఫైజ్, బివి నాగార్జున రెడ్డి , కోవెలకుంట్ల మండల పరిషత్,ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి , వైస్ ఎంపీపీ షాజహాన్, తదితర వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం లో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వైఎస్ఆర్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై మద్దతు ఇచ్చిన సొంత వారిలోనే వ్యతిరేకిత వెల్లడవుతున్నదని రాబోయే రోజులు వైసీపీ వే అన్నారు. అందువల్ల పార్టీ కోసం కష్టపడే వారికే



గుర్తింపు ఉంటుందని పార్టీ ఇచ్చిన పదవులు అలంకారప్రాయంగా లేకుండా పార్టీ కోసం పని చేయండని వైయస్సార్ పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో అధికారుల పనితీరు విడ్డూరంగా ఉందని,కూటమి నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు జాగ్రత్త అని వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని అన్నారు.కూటమి ప్రభుత్వంలో అరాచకపాలన కొనసాగుతుందని నాడు కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన వారే నేడు బాధపడుతున్నారని వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్ జగన్ 2.0 కాటసాని రామిరెడ్డి 2.0 చూస్తారని అన్నారు.

## రూ.19 లక్షలతో సీసీ కాలువల నిర్మాణానికి భూమి పూజ

**: డోన్ పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా ఎమ్మెల్యే కోట్ల**



**డోన్ రూరల్ జనవరి 23 ప్రభాతవార్త :** డోన్ పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని మూడో వార్డు స్వీపర్ కాలనీలలో దాదాపు 19 లక్షల రూపాయలతో సిసి కాలవలను నిర్మాణ పనులను చేపట్టడానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో మోలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికే పని రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరి కిషన్ మహిళ నాయకురాలు సరోజ పట్టణ టిడిపి అధ్యక్షులు టీ రాఘవేంద్ర గౌడ్ చిట్యాల రఘు వడ్డే రమణబాబు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముగిసిన 40 గంటల శిక్షణ



**కర్నూలు లీగల్ , జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 19 నుంచి 23 వరకు కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి కార్యాలయ భవనం లో జరిగిన శిక్షణ కార్యక్రమము నేటితో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి. కమలాదేవ, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ హాజరయ్యారు . ఈ సంధర్భంగా కమలా దేవి మాట్లడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. ఈ మేరకు మధ్యవర్తిత్వంలను ఏ విధంగా చేయాలి అని న్యాయవాదులకు అవగాహన కల్పించా మన్నారు. చెన్నై నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది శశి దేవి మరియు రత్నతార న్యాయమధ్యవర్తిత్వం పై వాదులకు శిక్షణ ఇచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గారు మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులు, సామాజిక సేవ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఫోటో : న్యాయవాధులతో మధ్యవర్తిత్వం శిక్షకులు

## రక్తదాన శిబిరానికి భారీగా తరలి వెళ్ళిన తెలుగు యువత

**: ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు**

**పెద్దకడబూరు జనవరి 23 ప్రభాతవార్త** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి టిడిపి యువనేత నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి పెద్దకడబూరు మండలం నుండి రక్తదానం చేసేందుకు ఆయా గ్రామాలకు చెందిన టిడిపి యువత భారీగా తరలి వెళ్లి తమ అభిమాన నాయకుడు జన్మదిన సందర్భంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న బొగ్గుల ఏసేపు మండల కన్వీనర్ జి మల్లికార్జున సొసైటీ చైర్మన్ లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప క్లస్టర్ ఇంచార్జ్ మురళి కృష్ణ సాగునీటి సంఘం అధ్యక్షులు సత్య గౌడ్ డైరెక్టర్ ఎం.జి నరసన్న చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.



## వచ్చే ఎన్నికల్లో.. వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేస్తాం : మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**: రాయలసీమను అభివృద్ధి చేసేది జగనే**

**పత్తికొండ రూరల్ జనవరి 23 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లోకేష్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి తెలుగుదేశం పార్టీ లోకి చేర్పించుకునేందుకు కుట్ర లు చేస్తుందని, వారి కుట్రలను ధైర్యంగా ఎదుర్కొని వచ్చే స్తానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేయాలని పత్తికొండ మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పత్తికొండ లో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం స్థానిక గోపాల్ ప్లాజా ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశం లో ఆమె మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని,వైయస్సార్ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో కమిటీలో ఏర్పాటు చేసి కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ సమావేశానికి వైయస్సార్ పార్టీ మాజీ శాసనమండలి



సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేది జగన్ తప్ప, కూటమి ప్రభుత్వం రాయలసీమకు చేసిందేమీ లేదని, ఉదాహరణకు తెలంగాణ ముఖ్యమంత్రితో రహస్య మంతనాలు జరిపి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపు చేసి రాయలసీమ ప్రజలకు తీరని అన్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని, ఆ విషయాన్ని తెలంగాణ ముఖ్య మంత్రి అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను నాడు నేడు, అమ్మఒడి పథకాలను కాపీ కొట్టి పేరు మార్చి అమలు చేస్తున్నవే తప్ప, కూటమి ప్రభుత్వం సొంత ఆలోచనలతో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన రీసర్వే పై తప్పుడు ప్రచారం చేసి రైతులను భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు దండుకొని ప్రస్తుతం అదే రీసర్వేను టిడిపి ప్రభుత్వం కొనసాగిస్తుందన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను తెచ్చిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వైద్య విద్యను నీరుకార్చే విధంగా మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలోకి మార్చి వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేసే కుట్రకు కూటమి ప్రభుత్వం తెరతీసిందన్నారు .ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి పత్తికొండ మండలం ఎంపీపీ నారాయణదాసు, నియోజకవర్గంలోని అన్ని మండలాల వైయస్సార్సీపి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిదాలకు తావులేకుండా సిబ్బంది పనులు చేయాలి

**- మొక్కల సంరక్షణ సాధ్యంకాక వదిలేసినా,చనిపోయినా నాటు కోవడానికి అవకావాలు**

**- జాతీయ ఉపాధిహామీ పథకంలో జరిగిన అవకతవకలపై రివరీకిచేసేందుకు అదేశాలు**

**- నంద్యాల జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సుర్యనారాయణ**

**పగిడ్యాల, జనవరి, 23,ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహాపథకం అమలులో తప్పిదాలకు తావులేకుండా సిబ్బంది నిబంధనల ప్రకారం పనులు చేయాలనీ నంద్యాల జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సుర్యనారాయణ అన్నారు. స్థానిక పగిడ్యాల మండల అభివృద్ధి కార్యాలయం అవరణంలో 19వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. పగిడ్యాల మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీన ఉపాధిహామీ పథకం నందు 1-4-2024 నుండి 31-3-2025 వరకు ఆయా గ్రామపంచాయతీలలో జరిగిన పనులపై 17-11-2025 నుండి 31-11-2025 వరకు జరిగిన వాటిపై 19వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదికలో ఎస్ఆర్‌పి ఆధ్వర్యంలో ఆయా గ్రామపంచాయతీల వారిగా పనులకు సంబంధించి డిఆర్‌పిలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సుర ్యనారాయణ మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీపథకం అమలులో తప్పదాలు తావు లేకుండా సిబ్బంది పనిచేయాలనీ 60శాతం ఉపాధిపనులు చేయకుండా వుంటే ఏలా వస్తాయి మీకు జీతాలు అనీ అసహనం వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామపంచాయతీ,పాతముచ్చుమర్రి గ్రామపంచాయతీ, పగిడ్యాల గ్రామపంచాయతీ, సంకరేణిపల్లె గ్రామ పంచాయతీ, ఎం.గణపురం గ్రామ పంచాయతీ, లక్ష్మాపురం గ్రామ పంచాయతీ, కొత్త ముచ్చుమర్రి గ్రామ పంచాయతీల పరిధిలో 1-4-2024 నుండి 31-3-2025 ఆర్థికసంవత్సరానికి సంబంధించి 824 పనులు చేపట్టగా కూలీలవేతనాలు ఖర్చు రూ. 44076828లు, సామాగ్రి ఖరుచ్చ రూ. 27228056లు, మొత్తం రూ. 7,1304884లు ఖర్చుచేయడం జరిగిందన్నారు. రూ.15825లు రికవరికి అదేశాలు జారీచేశామనీ, రూ.5500లు జరిమానా విధించామన్నారు. మొక్కలు మళ్లీ నాటేందుకు రూ. 54215లు, అదేవిధంగా ఏపిడికి రూ.833761లు సంబంధించి విచారించమనీ ఆదేశించామన్నారు. సిబ్బంది రిజిస్ట్రేషన్ జాబ్‌కార్డులు అప్‌లోడ్ చేయాలనీ కూబిక్ మీటర్ కూలీలు పనిచేస్తే 307లు వేతనం పడుతుందనీ కూలీలకు తెలియజేయాలన్నారు. రైతులు చెట్లు నాటుకోవడం జరిగిందనీ వారి సంరక్షణసాధ్యంకాక కొందరు వదిలేశారన్నారు. కొన్ని చెట్టు చనిపోయాయనీ వాటికి సంబంధించి షోకాజ్ నోటీస్ ఇచ్చి తిరిగి



నాటుకోవడానికి అవకాశం వుందనీ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సుర్యనారాయణ తెలిపారు. పీడీతోపాటు విజిలెన్స్ అధికారులు సీభారాణి, పరమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, ఎపిఓ మద్దిలేటి, పిఆర్‌జెయి జావేద్, ఎస్ఆర్‌పిలులక్ష్మినారాయణ, డిఆర్‌పిలు శరత్, యం.రమేష్, కిరణ్, జి.రమేష్ ఈసి నజీర్,టిఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు ఆయాగ్రామమాల సచివాలయాల సిబ్బందిపాల్గొన్నారు.

**పగిడ్యాలకు ఫీల్డు అసిస్టెంట్‌ను నియమించాలి**

**- జ్ఞానసూర్యుడు**

పగిడ్యాల గ్రామపంచాయతీకి ఫీల్డు అసిస్టెంట్‌ను నిమించాలనీలేనందును ఇబ్బందులకు గురతుతున్నామనీ జ్ఞానసూర్యుడు పీడి దృష్టికితెచ్చారు. ఫీల్డు అసిస్టెంటు వుంటే పనులు బాగాజరుగుతాయనీ, రాజకీయాల జోక్యంవల్ల ఫీల్డుఅసిస్టెంట్ నియామకం చేయడంలేదన్నారు. ఫీల్డు అసిస్టంట్‌ను నియమించాలనీ పీడిని కోరారు.

# జాతీయ రహదారిపై.. వలస కూలీలను వెంటాడిన మృత్యు ఘోష..!

**: బొలెరో కంటైనర్ వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఒక యువతి అక్కడికక్కడే మృతి**

**: ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో నలుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు**

**ఆత్మకూరు జనవరి 22 ప్రభాతవార్త :** ఆత్మకూరు గుంటూరు జాతీయ రహదారి 340సి పై కర్నూలు జిల్లా కోసిగి మండలం కామన్ దొడ్డి, ముక్కలదొడ్డి, గ్రామాలకు చెందిన వలస కూలీలు గుంటూరు జిల్లా కేంద్రానికి కూలీలుగా తమ ఇళ్లకు తాళాలు వేసుకొని కుటుంబంలో చిన్న పిల్లలు పెద్దలు మహిళలు కలిసికట్టుగా దాదాపు 20 మంది కి పైగా శుక్రవారం ఆత్మకూరు మీదుగా బయలుదేరారు మృతి ఘోష వెంటాడుతూనే ఉంది అనుకోని రీతిలో 12 సంవత్సరాల



యువతి ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన సంఘటన చోటు చేసుకుంది వెంటనే విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మకూరు ఎస్సై వెంకట నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నలుగురు తీవ్ర గాయాలతో రక్తస్రావంతో ఇబ్బంది పడుతున్న వ్యక్తులను వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నారు బాలిక మృతి చెందిన సంఘటన కళ్ళ ముందరనే జరిగిన సంఘటనను చూసి తల్లిదండ్రులు బంధువులు శోకసంద్రంలో కన్నీరు మున్నీరుగా ఉన్నారు వలస కూలీలను రోడ్డు ప్రమాదం వెంటాడడంతో కోసిగి మండలానికి చెందిన మారెమ్మ హనుమంతు హుసేని జయరాజులకు బలమైన గాయాలు కావడం జరిగిందని పోలీసులు తెలిపారు రోడ్డు ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్మకూరు పోలీసులు తెలిపారు వలస కూలీలకు మానవత్వం చాటుకున్న ఆత్మకూరు ఎస్సై వెంకట నారాయణ రెడ్డి ప్రాణం విలువ తెలిసిన ప్రతి మనిషి తోటి మనిషికి సహాయం చేసినప్పుడే నిజమైన మానవత్వం ఉంటుందని చెప్పవచ్చు తల్లిదండ్రులతోపాటు వలస కూలీలుగా బతుకుదేరువు కోసం బయలుదేరిన కూలీలకు అనుకోని రీతిలో రోడ్డు ప్రమాదం జరగడం ఆకలితో అలమటిస్తున్న కుటుంబాలకు అన్నం పెట్టి మరోసారి మానవత్వం చాటుకున్న ఎస్సై వెంకట నారాయణరెడ్డి వలస కూలీలకు భరోసా కల్పించి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడంతో పోలీస్ శాఖలో మానవత్వం చాటుకున్న ఎస్సై కి రుణపడి ఉంటామని వలస కూలీలు ప్రశంసలు కురిపించారు